క్లుప్తంగా

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి


మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

పుట్టపర్తి టౌన్: ఆత్మీయ అనుబంధాలు, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి అంటే భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్లు, పాడిపంటలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. అన్నపూర్ణగా పేరుగాంచిన తెలుగు నేల మీద రైతులు, గ్రామీణ వృత్తుల వారు సుఖశాంతులతో తులతూగాలని ఆకాంక్షించారు.

కేతిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

ధర్మవరం: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగ రోజున దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, భోగ, భాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు


అలంకరణలో చంద్రమౌళేశ్వరస్వామి

మడకశిర: భోగి పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని చంద్రమౌళేశ్వర, భోగి రామేశ్వర, మల్లేశ్వర, దత్త బాణ లింగేశ్వర, అయ్యప్పస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వేమయ్యయాదవ్

బత్తలపల్లి: సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను సోమవారం పార్టీ మండల కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేమయ్యయాదవ్‌తో పాటు నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీపీఐ నాయకులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాల్యవంతం కుళ్లాయప్ప, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తల నాగభూషణ, వడ్డే సన్న పెద్దన్న, సత్యప్ప, రాందాసు, వెంకటప్ప, ఆదెప్ప, నాగరాజు, ఎర్రంశెట్టి రమణ, హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు యర్రాయపల్లికి మంత్రి సత్యకుమార్

బత్తలపల్లి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ మంగళవారం యర్రాయపల్లికి రానున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. గ్రామంలో చేపట్టిన సిమెంట్ రోడ్లను మంత్రి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు చెప్పారు.

ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలి


ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ఆర్డీఓ సువర్ణ, కమిషనర్ ప్రహల్లాద

పుట్టపర్తి రూరల్: తెలుగు సంస్కృతికి ప్రతీక సంక్రాంతి అని ఆర్డీఓ సువర్ణ అభివర్ణించారు. సోమవారం శిల్పారామంలో జరిగిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ ఆకృతులలో వేసిన ముగ్గులను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. ప్రతిఇంట సిరి సంపదలు తులతూగాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని, ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ముగ్గుల పోటీల నిర్వాహకులు సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, శిల్పారామం ఏఓ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం


లక్ష్మీ గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు


హాజరైన భక్తులు


స్వామివారిపై తలంబ్రాలు పోస్తున్న పండితులు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతూరు ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం లక్ష్మీ గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు బాల రంగాచార్యులు, నరసింహాచారి పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం తిరుకల్యాణోత్సవం జరిపించారు. రంగనాథస్వామి, లక్ష్మీదేవి, గోదా దేవి, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తరపున రాజశేఖర్, మనోజ్, దేవి దానకర్ణ, వినోద్, పని, రామక్రిష్ణ, దంపతులు కూర్చుని పూజలు చేశారు. రంగనాథస్వామి, శ్రీలక్ష్మీదేవి, గోదాదేవి, ఉత్సవ విగ్రహాలను కొండేటి ప్రసాద్ కుటుంబ సభ్యులు వితరణ చేశారు. అదే విధంగా అన్నదానం చేశారు. బత్తలపల్లికి చెందిన మనోజ్ మాంగల్యాన్ని వితరణ చేశారు.

పెద్దమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని పొడరాళ్లపల్లిలో పెద్దమ్మ దేవతకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పల్లకీలో కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. అలాగే రామస్వామి తండాలో మారెమ్మ దేవతకు అర్చకులు రఘునాథశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.


పెద్దమ్మ దేవతను పల్లకీలో ఊరేగిస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

తనకల్లు: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన బైక్ భాస్కర్‌రెడ్డిని పలువురు నాయకులు సోమవారం చీకటిమానిపల్లిలోని నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించిన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, సహకరించిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మమద్ తదితరులకు కృతజ్ఞతలను తెలిపారు. అందరి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, సర్పంచ్ సురేష్‌రెడ్డి, నాయకులు భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి, గణేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, శ్రీకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, చిదానందరెడ్డి, బీఎస్ నిజాం, సమరసింహారెడ్డి, మాధవరెడ్డి, కొండా మల్లికార్జున, చిన్నపరెడ్డి, రెడ్డి పీరా, మధు, రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, నరేంద్ర, నరసింహులు, ఆది, సర్వేశ్వర్‌రెడ్డి, లక్ష్మీదేవి, సూరి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.


బైక్ భాస్కర్‌రెడ్డిని అభినందిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


నాటి గురువులతో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సందడిగా అపూర్వ సమ్మేళనం

పరిగి: మండలంలోని ఊటుకూరులో సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల మొత్తం కలియ తిరిగి నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరి కష్టసుఖాలను ఒకరు తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మనోజ్ ఆరాధ్య , విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేణు గోపాలరావు, ఫణికుమార్, ఉపాధ్యాయులు ఏలియా, బాలకృష్ణ, షానవర్‌బాషా, అశోక్‌కుమార్, నూర్ మహమ్మద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

'విలువలు మరచిపోకూడదు' పుస్తకం ఆవిష్కరణ

పావగడ: సమాజానికి ఉపయోగపడే ఉత్తమ విలువలతో కూడిన 'విలువలు మరచి పోకూడదు' పుస్తకం ఎంతో విలువైనదని బెంగళూరు విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డా చిత్తయ్య పూజార్ అన్నారు. తాలూకాలోని కిలార్లహళ్లి గ్రామంలో రాష్ట్రస్థాయి సంపన్మూల వ్యక్తి నవీన్ కిలార్లహళ్లి రచించిన ×విలువలు మరచిపోకూడదు౯ పుస్తకాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆటు పోట్లు ఎదుర్కొన్న వారు చరిత్రను సృష్టిస్తారన్నారు. అలాంటి కోవకు చెందిన రచయిత నవీన్ కిలార్లహళ్లి అని కొనియాడారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో యువత దురలవాట్లతో పెడదారిన పడుతున్న నేపథ్యంలో యువ సమాజానికి తన పుస్తకం ద్వారా చక్కటి సందేశాన్ని అందించారన్నారు. ఈ పుస్తకాన్ని అందరూ కచ్చితంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకుడు సణ్ణ నాగప్ప, రైతు కవి డా శంకరప్ప, కసాప అధ్యక్షుడు కట్టా నరసింహమూర్తి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు పుస్తకాన్ని ఉంచి అలంకరించిన బుట్టను మహిళలు గ్రామంలో ఊరేగించారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గ్రామీణ రోడ్ల అధ్వానం


నల్లచెరువు - కమ్మవారిపల్లి రోడ్డు దుస్థితి


కంకర తేలిపోయిన ఉబిచర్లకు వెళ్లే రోడ్డు

నల్లచెరువు: మండలంలో పలు గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయి. దామవాండ్లపల్లి - గొర్లవాండ్లపల్లి, నీలవాండ్లపల్లి, ఉబిచర్ల గ్రామాలకు వెళ్లే రహదారులతో పాటూ మండల కేంద్రం నల్లచెరువు నుంచి కమ్మవారిపల్లికి వెళ్లే రహదారి అడుగడుగునా కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. రాష్ట్రంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం రోడ్లు బాగు చేస్తామంటూ ప్రకటించింది. అయితే అక్కడక్కడ ప్యాచ్ వర్కులు చేసి చేతులు దులుపుకుంది. పాలకులు, అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


దామవాండ్లపల్లి వద్ద రోడ్డు పరిస్థితి


గొర్లవాండ్లపల్లి రోడ్డు

వైద్య ఆరోగ్య శాఖలో సమస్యలు తీర్చండి

ధర్మవరం అర్బన్: వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సమస్యలను తీర్చాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల కోదండ రామిరెడ్డి కోరారు. ఈ మేరకు యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేశ్వరరెడ్డి, సహాయ కార్యదర్శి భారతమ్మ సోమవారం ధర్మవరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి సన్మానించిన అనంతరం వినతిప్రతం అందించారు. జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మీనాయక్ ఆధ్వర్యంలో కడపలో త్వరలో జరగబోయే 8 జిల్లాల మలేరియా సబ్‌యూనిట్ అధికారుల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా రావాలని మంత్రిని ఆహ్వానించారు.


మంత్రి సత్యకుమార్‌కు సమస్యలు విన్నవిస్తున్న యూనియన్ నాయకులు

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు

ఓడీచెరువు: ట్రూఅప్, సర్దుబాటు చార్జీలను తక్షణమే ఉపసంహరించి విద్యుత్ చార్జీల తగ్గించాలంటూ కార్మిక, రైతు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిరసన తెలిపారు. విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, వీవీ రమణ, సీపీఎం మండల కన్వీనర్ కుళ్లాయప్ప, శ్రీరాములు, పంచాయతీ కార్మికులు అంజనప్ప, నాగమ్మ, నిర్మల, శ్రావణి, లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు



తిరుమల దేవుని ఆలయంలో నేటి నుంచి సంక్రాంతి సంబరాలు


తిరుమలదేవుని ఆలయం

గాండ్లపెంట: వేపరాల పంచాయతీ బోయపల్లిలోని తిరుమలదేవుని ఆలయంలో రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు, సాయంత్రం 6 గంటలకు భక్తులు స్వామి గొడుగుల మెరవణి చేసి సమీపంలోని తిరుమలదేవుని కొండపైకి కాలినడకన వెళ్లి ఆలయంలో రాత్రంతా జాగారం, భజనలు, కోలాట ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకుంటారు. అదే రోజు రాత్రి ఆలయంలో దేవరెద్దుకు పూజలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

రమణ మహర్షి ఆశ్రమంలో సంక్రాంతి వేడుకలు


గోమాతకు పూజలు చేస్తున్న రమణ మహర్షి ట్రస్ట్ నిర్వాహకులు, భక్తులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపాన గల భగవాన్ రమణ మహర్షి ఆశ్రమంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా రమణ మహర్షి ట్రస్టు వ్యవస్థాపకుడు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రమణ మహర్షి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం వందలాది మందికి అన్నదానం చేశారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి


మల్లాగుండ్ల భాస్కర్


సీవీ నారాయణరెడ్డి


రఘురామయ్య

ముదిగుబ్బ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లాగుండ్ల భాస్కర్, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి పార్టీలో ప్రాధాన్యత కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎం.రఘురామయ్య పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుక్కపట్నం మండలం కొత్తకోటకు చెందిన రఘురామయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కొత్తకోట సర్పంచ్ నాగమణి, పార్టీ సీనియర్ నాయకుడు కొత్తకోట కేశప్ప హర్షం వ్యక్తం చేశారు.

ఆలయాల్లో పూజలు

కనగానపల్లి: మకర సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగను పురస్కరించుకుని సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పలు గ్రామాల్లో ప్రజలు భోగి మంటలు వేసుకొని వాటి చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఇక ఇళ్ల లోగిళ్లలో మహిళలు అందమైన ముగ్గులు వేసి, వాటిపై గొబ్బేమ్మలు పెట్టి పూజలు చేశారు.


కదిరిలో హరిదాసుకు ధాన్యం వేస్తున్న మహిళలు

ఉత్సాహంగా భోగి

భోగభాగ్యాలు తెచ్చే భోగి పండుగను సోమవారంహిందువులు ఉల్లాసంగా జరుపుకొన్నారు. ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేశారు. పాత వస్తువులు, చెక్కలు, కట్టెలు మంటల్లో వేసి చలి కాచుకున్నారు. ఇక అమ్మాయిలు తలంటు స్నానం చేసి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి.. గొబ్బెమ్మలను ఉంచి దీపాలు వెలిగించి పూజలు చేశారు. భోగి(రేగు)పండ్లు, చెరుకుగడల ముక్కలు, నాణేలు, పూలను కలిపి చిన్నారుల తలపై పోసి దిష్టి తీశారు. చిన్నారులు, పెద్దలు తేడా లేకుండా గాలిపటాలు ఎగరేసి సంతోషంగా గడిపారు.

–సాక్షి బృందం:


పుట్టపర్తిలో చిన్నారికి భోగి పండ్లు పోసి హారతి ఇస్తున్న దృశ్యం


ఓడీ చెరువులో ఓ ఇంటి ముందు వేసిన ముగ్గు


కదిరిలో భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు


బత్తలపల్లిలో గాలిపటాలు ఎగరేస్తూ..

కియా కార్మికుడికి గాయాలు

పెనుకొండ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయపడిన సంఘటన మండల పరిధిలోని గ్లోవిస్ పరిశ్రమ ఎదురుగా సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... చెర్లోపల్లికి చెందిన ఆనంద్ కియా అనుబంధ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజులాగే తన ద్విచక్ర వాహనంలో విధులకు బయలుదేరాడు. మార్గమధ్యలో గ్లోవిస్ పరిశ్రమ సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. తీవ్రంగా గాయపడిన ఆనంద్‌ను అనంతపురం తరలించారు.